GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 307 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ గురువారం 15.05.2025 పేజీలు : 3



## భాద్యత లు స్వీకరించిన ఆర్టీఐ కమిషనర్లు

### -హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,మే14,హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర సమాచార (హక్కు) కమిషన్‌కు కొత్తగా నియమితులైన కమిషనర్ల పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చీఫ్ కమిషనర్ జి. చంద్రశేఖర్ రెడ్డి నూతన కమిషనర్లుగా నియమితులైన వారితో ప్రమాణం చేయించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్టీఐ నూతన కమిషనర్లుగా నియమితులైన పీవీ శ్రీనివాసరావు , మొహిసినా పర్వీన్ , దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యా రెడ్డి వరుసగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు నూతన కమిషనర్లకు అభినందనలు తెలియజేశారు.






# తెలంగాణకు పుష్కరశోభ..

- ప్రాంబించనున్నసీఎం రేవంత్ రెడ్డి
- పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం

## నే టి నుండి సరస్వతీ పుష్కరాలు

**టి మీడియా, మే 14,కాళేశ్వరం :**

భారతీయ సనాతన హైందవ సాంప్రదాయాలలో పుష్కర స్నానం ఒక అచంచలమైన గొప్ప భక్తి విశ్వాసం ఉన్నది. ప్రాణకోటి మనగడకు ఆధారమైన జలాన్ని ఆరాధించడం ఓ మోక్ష ప్రదాయమని శాస్త్రపరమైన నమ్మకం. అందుకే జీవరాశులన్నింటికీ జలం ప్రాముఖ్యత తెలపడానికి ప్రతి సంవత్సరం ఒక్కొక్క నదికి పుష్కరం వస్తుంది. భారతదేశంలోని 12 నదుల్లోనూ గురుడు మేశం నుండి మీన రాశి వరకు పన్నెండు రాశులలో ఒక్కొక్క రాశి లోకి ప్రవేశించినప్పుడు ఆయా నదులకు పుష్కరాలు వస్తాయి. గురుడు మిధున రాశిలోకి ప్రవేశించినప్పుడు సరస్వతీ నదికి పుష్కరాలు ప్రారంభమవుతాయి. రెండు జీవనదులు కలిసిన చోట సరస్వతీ నది ఉధ్భవించునని కాళేశ్వర ఖండములో స్పష్టం చేయబడింది. 15.05.2025 రోజున కాళేశ్వరంలో సరస్వతి నదీ పుష్కరాలు ప్రారంభం అవుతాయి. 15.05.2025 నుండి 26.05.2025 వరకు సరస్వతీ నది పుష్కరాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో అన్ని ఏర్పాట్లు చేస్తుంది ప్రభుత్వం. పుష్కరాలకు సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.ఉదయం 5 గంటల 44 నిమిషాలకు తొగుట ఆశ్రమం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ సంకల్పంతో సీఎం రేవంత్? రెడ్డి పుష్కర స్నానాలు ఆరంభిస్తారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనన్నున్నారు. ఈ పుష్కర ఘాట్ ప్రారంభం అనంతరం, కాళేశ్వర త్రివేణీ సంగమంలో సీఎం పుణ్యస్నానం ఆచరిస్తారు.

### సరస్వతి నది పుష్కర యాత్ర ఫలం

మాతృవంశం వారికి పిండ ప్రదానం చేయడం సరస్వతీ పుష్కరయాత్ర ఫలంగా చెబుతారు. అందుకే దాన్ని మాతృగయ అని కూడా అంటారు. సరస్వతీ నది అతి పురాతనమైనది. హిమాలయాల్లో పుట్టిన ఈ నది ప్రశస్తి ఋగ్వేదంలోనూ, భాగవతాధి పురాణాల్లోనూ, రామాయణ, మహాభారతంలోనూ కనిపిస్తుంది. బ్రహ్మ శిరస్సు నుండి ఉధ్భవించినదిగా చెప్పుకునే ఈ సరస్వతీ నది కొంతదూరం ప్రవహించి ఎడారి ప్రాంతమైన రాజస్థాన్ లో అదృష్యమవుతుంది. గంగా, యమునా నదులతో అంతరవాహినిగా ప్రయాగ వద్ద కలిసి ప్రవహించడం వలన ప్రయాగను త్రివేణి సంగమం అని అంటారు. అలాగే గోదావరి, ప్రాణహిత నదులలో కలిసి అంతర్వాహినిగా సరస్వతి నది ప్రవహిస్తున్నందున కాళేశ్వరం కూడా త్రివేణి సంగమంగా ప్రఖ్యాతి చెందినది. అందువలన కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పవిత్ర సరస్వతీ పుష్కరస్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని నమ్ముతారు.మానవులు తెలిసి తెలియక పుట్టినప్పటి నుండి చేసిన పాపాలు పుష్కర స్నానంతో తొలగిపోతాయని విశ్వాసం. ఈ నమ్మకంతోనే ఒక్కొక్క సంవత్సరం ఒక్కోనదికి వచ్చే పుష్కరాలకు వెళ్లి పుష్కర స్నానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుందని హైందవ సాంప్రదాయం. భారతీయ సనాతన సాంప్రదాయాలలో పుష్కర స్నానం ఒక గొప్ప భక్తి భావం, కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో సరస్వతీ పుష్కర స్నానం చేసిన పిదప శ్రీ మహా సరస్వతి అమ్మవారిని దర్శించుట వలన చాలా పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహించు చున్నందున కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో సరస్వతి నది పుష్కరాలు నిర్వహిస్తున్నారు. మే 15 నుండి 26- వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాల కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్‌ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశక్యతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం మరియు రద్దీ తగ్గుతుందని తెలిపారు. మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.సరస్వతీ నది పుష్కరాల కోసం తెలంగాణతోపాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.. ప్రతిరోజూ దాదాపు లక్ష మంది భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. దీనికి తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతన ఘాట్ నిర్మాణం, స్నానాల కొరకు షవర్లు ఏర్పాటు, టెంట్లు, చలువ పందిర్లు, లైటింగ్, ఓ.హెచ్.ఆర్ వాటర్ ట్యాంకులు నిర్మించి త్రాగు నీటి ఏర్పాటు, అదనపు కౌంటర్లు నిర్మాణం, సిమెంట్ రోడ్ల నిర్మాణం, పింఢ ప్రధాన మండపం, కేశఖండన మండపం నిర్మాణం, శాశ్వత మారుగుదొడ్లు, స్నానం గదుల నిర్మాణం, పుష్కర ఘాట్ పైన సరస్వతి అమ్మవారి రాతి విగ్రహం ఏర్పాటు, మేన్ ఘాట్ వద్ద స్వాగత తోరణం నిర్మాణం, హారతి ప్లాట్ ఫారం నిర్మాణం, గోదావరి నదిలో నీటివరకు తాత్కాలిక రోడ్డు ఏర్పాట్లతో తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. దేవాలయం వద్ద ప్రత్యేక హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాల కొరకు ఏర్పాట్లు చేశారు. అలాగే త్రివేణి సంగమం వద్ద పుష్కరాలు జరిగే పన్నెండు రోజులు సరస్వతి ఘాట్ పైన ప్రత్యేక హారతి కార్యక్రమం జరుగుతుంది.

### ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ప్రత్యేకంగా మహాలక్ష్మి బస్సులు : సరస్వతి పుష్కరాలకు తెలంగాణ ఆర్టీసీ కూడా సన్నద్ధమైంది. ఈ నెల 15 నుంచి 26 వరకు జరగనున్న ఈ పుష్కరాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు అనుగుణంగా టీజీఎస్ఆర్టీసీ కూడా ప్రత్యేకంగా బస్సులు నడపాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## జవాన్‌ను భారత్‌కు అప్పగించిన పాకిస్థాన్

### ఇరవై రోజులకు పైగా పాక్ కస్టడీ



**టీ మీడియా, మే 14,-ఢిల్లీ :** తమ అదుపులో ఉన్న సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్? పూర్ణమ్ సాహును భారత్?కు పాకిస్థాన్ అప్పగించింది. అట్టారి-వాఘా సరిహద్దు వద్ద పాకిస్థాన్ రేంజర్స్ జవాన్ పూర్ణమ్ కుమార్ సాహును బీఎస్ఎఫ్?కు అప్పగించారు. 20 రోజులకు పైగా పూర్ణమ్ కుమార్ పాక్ కస్టడీలో ఉన్నారు.పహల్గాం ఉగ్రవాద దాడి జరిగిన ఒక రోజు తర్వాత పాకిస్థాన్ సైన్యం పూర్ణమ్ సాహును అదుపులోకి తీసుకుంది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పూర్ణమ్ అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీని తర్వాత ఇరు దేశాల మధ్య తీవ్రమైన ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పూర్ణమ్ అప్పగింత మరింత ఆలస్యమైంది.పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో బీఎస్?ఎఫ్ 182వ బెటాలియన్‌లో పూర్ణమ్ సాహు పనిచేస్తున్నారు. ఏప్రిల్ 23న అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దు దాటాడు. అనంతరం పాకిస్థాన్ రేంజర్లు అతడిని అదుపులోకి తీసుకున్నారు. పాకిస్థాన్ సైన్యం సాహును అదుపులోకి తీసుకున్న సమయంలో అతని వద్ద సర్వీస్ రైఫిల్ ఉంది. సరిహద్దు దగ్గర రైతులను కాపాడే క్రమంలో సాహు సరిహద్దును దాటినట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఒక చెట్టు కింద విశ్రాంతి తీసుకోవడానికి వెళ్లి అనుకోకుండా పాకిస్థాన్ భూభాగంలోకి ప్రవేశించగా.. అతడిని పాక్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.సాహు స్వస్థలం పశ్చిమ బంగాల్?లోని హుగ్లీ జిల్లాలోని రిష్రా. పాకిస్థాన్ సైన్యం అతడిని అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి కుటుంబం ఆందోళనకు గురవుతోంది. అతనికి భార్య, ఏడేళ్ల కొడుకు ఉన్నారు. సాహును పాకిస్థాన్ అప్పగించడంపై అతని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. 'ఈరోజు మేము చాలా సంతోషంగా ఉన్నాం. సాహును సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం, బీఎస్ఎఫ్ అధికారులు చేసిన కృషి కృతజ్ఞతలు. గత రెండు వారాలు మేము నిద్రలేని రాత్రులు గడిపాం' సాహు కుటుంబ సభ్యులు తెలిపారు. పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో బీఎస్ఎఫ్ జవాన్లు అనుకోకుండా సరిహద్దు దాటే సంఘటనలు సర్వ సాధారణంగా జరుగు తుంటాయి.

## కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్.

## - ఈజీగా డౌన్‌లోడ్ చేసుకోండి..

2లో..

## వాక్సిన్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

- పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు



**టి మీడియా, మే 14, విజయవాడ :** భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్ రూపొందించిన లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ బయోలంపివాక్సిన్?ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ఆవిష్కరించారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ-జీఎఫ్ఎస్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లైవ్‌స్టాక్ టెక్ ఏఐ 2.0 కాన్‌క్లేవ్‌లో ఈ టీకాను ఆవిష్కరించారు. ఈ వ్యాక్సిన్ పశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, వ్యాధిలేని పశుపోషణను ప్రోత్సహించడం ద్వారా రైతులకు, పశుసంపత్తి యజమానులకు మేలు చేస్తుందని బయోవెట్ ప్రతినిధులు సీఎంకు వివరించారు.ప్రపంచంలోనే తొలి, అత్యంత సురక్షితమైన మార్కర్ వ్యాక్సిన్‌గా ఇది గుర్తింపు పొందిందని బయోవెట్ ప్రతినిధులు చంద్రబాబుకు వివరించారు. లంపీ స్కిన్ వ్యాధి నిర్ధారణ, నియంత్రణకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి బయోలంపివాక్సిన్ ఆమోదం పొందినట్లు చెప్పారు.కీలక పాత్ర పోషిస్తుంది : మన దేశంలో తయారై ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాక్సిన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పశు పోషణ రంగ అభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పశు సంపత్తి వృద్ధి లక్ష్యం 20 శాతం మేర ఉందని ఈ వ్యాక్సిన్ ఆ లక్ష్యాన్ని చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ టీకా ప్రతి ఏడాది ఒక్కసారి మూడు నెలల పైబడి ఉన్న పశువులకు ఇవ్వాల్సి ఉంటుంది. బయోవెట్ సంస్థ బెంగళూరులోని తమ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 500 మిలియన్ డోసుల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. ఈ వ్యాక్సిన్ గ్రామాల్లో పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంలో, డైరీ రంగ అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధిని పరిరక్షించడంలో గణనీయంగా సహాయపడుతుందని సంస్థ ప్రతినిధులు అధికారులకు తెలిపారు.మరోవైపు పశువుల్లో కాప్రిపాక్స్‌వైరస్ కారణంగా లంపీ స్కిన్ వ్యాధి సంభవిస్తుందని నిపుణులు పేర్కొన్నారు. ఇది గోట్‌పాక్స్, షీప్‌పాక్స్ కుటుంబానికి చెందిన వైరస్ అని తెలిపారు. ఇది సోకిన పశువులు జ్వరం బారినపడడమే కాకుండా వాటి చర్మంపై గడ్డలు ఏర్పడుతాయని చెప్పారు. వాటిపై రక్తాన్ని పీల్చే దోమలు, పురుగులు వాలి కుట్టినప్పుడు తీవ్ర రక్తస్రావం అవుతుందన్నారు. ఫలితంగా కొన్ని రోజుల్లోనే అవి బరువు కోల్పోవడంతోపాటు పాల దిగుబడి తగ్గిపోతుందని వెల్లడించారు. దీంతో పాటు శ్వాస, లాలాజల స్రావాలు కూడా మరింత ఎక్కువై పశువుల మరణానికి దారితీస్తుందని తెలియజేశారు.

## పంజాబ్ కల్తీ మద్యం కేసు

### - 23కు చేరిన మృతుల సంఖ్య



**టీ మీడియా, మే 14, అమృతసర్ :** పంజాబ్?లో కల్తీ మద్యం తాగి మృతి చెందిన వారి సంఖ్య 23కు చేరింది. మంగళవారం 21 మంది మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి 16మందిని అరెస్ట్ చేశారు. వారిని బుధవారం అమృత్‌సర్ కోర్టులో హాజరుపరచగా, రెండు రోజల పాటు పోలీస్ రిమాండ్‌ను విధించింది. ఇదీ జరిగింది! సోమవారం(మే 12న) రాత్రి అమృత్‌సర్ జిల్లా భంగాలీ, పతాల్‌పురీ, మరారి, కలన్, తల్వాండి ఖుమ్మన్, కర్నాలా, భంగ్వాన్, థెరేవల్ గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు కల్తీ మద్యం తాగడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమించడం వల్ల వారిని ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటన గురించి తెలిసిన వెంటనే గురుద్వారాల ద్వారా ప్రకటన కూడా జారీ చేశారు. ఇప్పటి వరకు 23మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.ఈ విషయం గురించి తెలిసిన వెంటనే డిప్యూటీ కమిషనర్ సాక్షి సాహ్నీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు ప్రభాజిత్ సింగ్‌తో సహా 16మందిని పోలీసులు అరెస్ట్ చేసి వారిపై సెక్షన్ 105 బీఎన్ఎస్, 61ఏ కింద రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. వారిని బుధవారం కోర్టులో హజరు పరచి 10 రోజులు పోలీసు రిమాండ్ విధించాలిని కోరారు. కానీ రెండు రోజుల రిమాండ్‌కు కోర్టు ఆదేశించింది. కల్తీ మద్యాన్ని తయారు చేయడానికి ఆన్‌లైన్ నుంచి భారీగా మిథనాల్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం.

### రూ.10 లక్షల పరిహారం

ఈ ఘటనకు సంబంధించిన బాధితుల కుటుంబాలకు పంజాబ్ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మంగళవారం బాధితుల కుటుంబాలను పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పరామర్శించారు. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించారు. ఈ ఘటనకు కారకులైన వారిని వదలిపెట్టేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అందాల పోటీలపై సర్కార్ శ్రద్ధ సిగ్గుచేటు

**-మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో :** రాష్ట్రంలో వడ్ల కొనుగోలు విషయంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై బుధవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘాటుగా స్పందించారు.రైతులంతా ఆగచాట్లకు గురైతుంటే రాష్ట్ర సర్కార్ అందాల పోటీలపై శ్రద్ధ పెడుతుంది.చాలా బాధపడేటువంటి విషయం.రైతులకు సర్కార్ ఇచ్చిన అనేక హామీల మాట నిలబెట్టుకోవడంలో విఫలం అయినా కష్టపడి పంట సాగు చేశారు.చివరకు కొనే దగ్గర రైతంగాం అనేక రకాల అవస్థలకు గురవుతున్నారు.కొనుగోలు విషయంలో ప్రతిరోజు రైతులు ధర్నా చేస్తున్నారు. రోడ్లపైకి వస్తున్నారు.రాజకీయ పార్టీలు చేస్తున్నవి కావు. స్వచ్ఛందంగా రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేస్తున్నారు.పండించిన పంటకొంటాం అన్న సర్కార్ ఎందుకు కొనట్లేదాని రైతులు ప్రశ్నిస్తున్నారు.కొనుగోలు కేంద్రాల దగ్గర పడిగాపులు ఎందుకు కాయల్సి వస్తుంది.ధాన్యం కాంట వేయడానికి వేసిన దానిని మిల్లులకు తరలించడానికి రోజుల తరబడి సమయం పడుతుంది.పది హేను నుండి ఇరవై రోజులు ప్రాసెస్ కంప్లీట్ కావడానికి సమయం పడుతుంది.తీవ్రమైన ఎండలు ఉన్నాయి.. ఎందుకు సర్కార్ ఇంత వైఫల్యం చెందుతుంది. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలించడం లో ట్రాన్స్పోర్ట్ చాలా కీలకం.బి ఆర్ ఎస్ హాయం లో ట్రాన్స్ పోర్ట్ టెండర్ లు పారదర్శకంగా నిర్వహించాము.వాళ్ళు వాహనాలు సకాలంలో పంపించకపోతే టెండర్ రద్దు చేసేవాళ్ళం.ట్రాన్స్పోర్ట్ టెండర్ లు వారికి అర్హత లేకున్నా.. వాహనాలు లేకున్నా కాంగ్రెస్ కార్యకర్తలకు కట్టబెట్టారు.అందుకే ట్రాన్స్పోర్ట్ వ్యవస్థ కుప్పకూలింది.గన్ని బ్యాగ్ ల సరఫరా సరిగా లేదు. కొత్తవి ఇవ్వట్లేదు.కిందమీద పడి మిల్లులకు ధాన్యం వెళితే తరుగు తీస్తున్నారు.మిల్లర్లు చెప్పి మరీ తరుగు తీస్తున్నారు.. వారి మీద ప్రభుత్వానికి నియంత్రణ లేదు.ప్రత్యక్షంగా దోపిడీ జరుగుతుంది.వడగళ్ళ వాన పడి పంట నష్టపోతే పరిహారం లేదు.అకాల వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోతుంది.

**చీమ కుట్టినట్లు అయినా ఉన్నదా**

రైతులు ఇన్ని రకాల ఇబ్బందులు పడుతుంటే మీరు అందాల పోటిల్లో నిమగ్నం అయి వుంటారా?మంత్రులు రైతులు ఇబ్బందుల పైన ఒక్కనాడు సమీక్షించి సాంత్వాన కల్పించిన దాఖలాలు లేవు.హెలికాప్టర్ లో తిరుగుతున్న మంత్రులు రైతుల దగ్గరికి కార్ లల్లో కూడ వెళ్ళట్లేదు.రైతులు ఇబ్బందులు కన్పించడం లేదా?ఇదెక్కడి దుర్మార్గం. ఇదెక్కడి అన్యాయం.రైతులు గగ్గోలు పెడుతున్నారు.కాంగ్రెస్ కి ఓటు వేసి పాపం చేశామని రైతులు చెంపలు వేసుకుంటున్నారు. కొందరు ప్రభుత్వాన్ని మాట్లాడకూడని దుర్భాషలాడుతున్నారు.తక్షణమే తడిసిన, కొట్టుకుపోయిన ధాన్యం కు రైతంగానికి పరిహారం కట్టించాలి అని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బతుకమ్మ ఆడిన ప్రపంచ అందగత్తెలు

**-సంప్రదాయ దుస్తుల్లో వరంగల్‌లో సందడి**



**టి మీడియా, మే 14, వరంగల్** :మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన ప్రపంచ సుందరీమణులు బుధవారం వరంగల్ పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు జిల్లా అధికారులు. అలాగే వరంగల్ హరిత హోటల్‌లో సందడి చేశారు. హోటల్ ప్రధాన ద్వారం ముందు బతుకమ్మ ఆడారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మ ఆడారు. డోలు-సన్నాయిలతో సుందరిమణులకు జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుపరికిణిలో సందడి చేశారు.ఆ తర్వాత ములుగు జిల్లా రామ పాలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



# రామప్ప, వేయిస్తంభాల గుడి

**సందర్శించిన ముద్దుగుమ్మలు**



**టీ మీడియా, మే 14,%-%వరంగల్ :** కాకతీయుల కళా వైభవానికి ప్రపంచ ముద్దుగుమ్మలు ఫిదా అయ్యారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా ఓరుగల్లుకు చేరుకున్న అందాల భామలు రామప్ప, వేయి స్తంభాల గుడిని సందర్శించారు. చూపుతిప్పనివ్వని రామప్ప శిల్పాల హొయలకు ముగ్దులయ్యారు. వేయి స్తంభాల ఆలయమంతా కలియ తిరిగిన సుందరీమణులు నిర్మాణ నైపుణ్యానికి ఆశ్చర్యపోయారు. సంప్రదాయ దుస్తుల్లో హాజరైన ముద్దుగుమ్మలు ఇరు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణ జరూర్ ఆనా" పేరుతో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా సాగుతున్నాయి. పర్యాటకుల స్వర్గధామంగా పిలుచుకునే ఓరుగల్లు వైభవాన్ని ప్రపంచ సుందరీమణులు ఆస్వాదిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా 57 మంది ముద్దుగుమ్మలు వరంగల్‌కు చేరుకున్నారు. హనుమకొండలోని హరిత హోటల్‌లో దిగిన అందగత్తెలకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సీపీ సన్‌ప్రీత్ సింగ్‌తో పాటు మహిళలు బతుకమ్మలు, మేళతాళాలతో సాదర స్వాగతం పలికారు. మిస్ వరల్డ్ పోటీదారుల్లోని ఓ బృందం ములుగు జిల్లాలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని సందర్శించింది. గిరిజన సంప్రదాయ కొమ్ముకోయ నృత్యాల ప్రదర్శనలతో అధికార యంత్రాంగం స్వాగతం పలికింది. చీరకట్టులో ఆలయానికి వచ్చిన ముద్దుగుమ్మల హొయలొలికే రామప్ప శిల్ప సౌందర్యానికి ముగ్దులయ్యారు. శతాబ్దాలు దాటినా చెక్కుచెదరకుండా సాండ్ బాక్స్ టెక్నాలజీతో నిర్మితమైన రామప్ప ఆలయ ప్రత్యేకతను తెలుసుకున్నారు. నీటిలో తేలియాడే ఇటుకలను స్వయంగా చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.నంది చెవిలో తమ కోరికలు : ప్రత్యేక పూజలు చేసి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. మరో బృందం హనుమకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించింది. ఆలయం ముందున్న నంది వద్ద అందరూ కలిసి ఫోటోషుట్ నిర్వహించారు. నంది చెవిలో తమ కోరికలు చెప్పుకున్న సుందరీమణులు వేయి స్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలుచేశారు.కాకతీయుల కళా వైభవంతో పాటు పేరిణి, గుస్సాడీ, కూచిపూడి నృత్యాలను మిస్‌వరల్డ్ పోటీదారులు తిలకిస్తున్నారు. కళ్లు చెదిరే లేజర్ షో, లైటింగ్ షోలను వీక్షించనున్నారు. అనంతరం హరిత హోటల్‌లో చేయి తిరిగిన చెఫ్‌లు చేసిన తెలంగాణ ప్రత్యేక వంటకాలను ఆస్వాదించనున్నారు. సుందరాంగుల పర్యటన దృష్ట్యా పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు.



# రెయిన్ అలర్ట్..

**ఏపీలో వానలే వానలు**

**టీ మీడియా, మే 14,-అమరావతి :**

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.. పగలు ఎండలు, సాయంత్రం వేళ అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్‌కు కీలక సూచనలు చేసింది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భిన్నమైన వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు, మరికొన్ని చోట్ల ఎండలు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గురువారం (15-05-25) అల్లూరి సీతారామరాజు, పార్వతీపురంమన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.శుక్రవారం (16-05-25) అల్లూరి సీతారామరాజు, కోనసీమ, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. పిడుగులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వద్ద నిలబడరాదన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా జగ్గిలిబొంతులో 53.5మిమీ, రాగోలులో 49.2మిమీ, శ్రీకాకుళం 47.2మిమీ, ఏలూరు జిల్లా పూళ్ళలో 44.5మిమీ, శ్రీకాకుళం ఎల్ఎన్ పేటలో 38.5మిమీ, ఆముదాలవలసలో 35.7మిమీ, ఏలూరులో 34.5మిమీ, పార్వతీపురంమన్యం జిల్లా పాలకొండలో 32.7మిమీ వర్షపాతం నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ చెప్పారు.అలాగే రేపు ఉష్ణోగ్రతలు 41-43°C మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. పార్వతీపురంమన్యం జిల్లా గరుగుబిల్లిలో తీవ్రవడగాలులు, శ్రీకాకుళం-1, విజయనగరం-16, పార్వతీపురంమన్యం-10, అల్లూరి-1, కాకినాడ-5, తూర్పు గోదావరి-1 మండలాల్లో(34) వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలిపారు.బుధవారం ప్రకాశం జిల్లా కొనకనమిట్ల, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 42.8°C, పల్నాడు జిల్లా కాకాని 42.7°C , బాపట్ల జిల్లా కొమ్మలపాడులో 42°C, నెల్లూరు జిల్లా దగదర్తిలో 41.7°C , నంద్యాల జిల్లా బొల్లవరంలో 41.6°C చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. 33 ప్రాంతాల్లో 41°C కు పైగా ఉష్ణోగ్రతలు రికార్డైనట్లు వివరించారు.ఎండతీవ్రంగా ఉండి బయటకు వెళ్లేప్పుడు తలకు టోపి, కర్చీఫ్ కట్టుకోవాలి, గొడుగు ఉపయోగించాలి. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలి. గుండె సంబంధిత వ్యాదులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగకూడదని, శారీరక శ్రమతో కూడిన కఠినమైన పనులను ఎండలో చేయరాదని సూచించారు.

# ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలి

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, విధులు గర్వంగా మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎఫ్ఐఆర్ లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేశారు.వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు. అసాంఘిక , చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో, గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డి ఎస్పీ, ఉమా మహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నా రు.

# యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



**టీ మీడియా ,మే 14 ,చిన్నచింతకుంట :**చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామం లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడ్డుకున్న గ్రామస్తులు. గత కొన్ని రోజులుగా పెద్ద వడ్డేమాన్ కేంద్రం గా దమగ్నపూర్ అడ్డాగా ఇసుకను జేసీబీ టిప్పర్ తో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నిమ్మకు నీరేత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు.అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తో ఈ రోజు స్వయంగా గ్రామస్తులు జేసీబీ మరియు టిప్పర్ ను పట్టుకొని స్థానిక చిన్న చింతకుంట పోలీసులకు పట్టించడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని తూ తూ మంత్రం గా ఫైన్ వేసి విడిచి పెట్టకుండా కేసు చేసి కోర్టు లో అక్రమంగా తరలించిన వ్యక్తులపై శిక్ష పడే విధంగా చర్యలు తీసుకొని మరల ఎటువంటి పర్మిషన్ లేకుండా ఇసుక తరలించాలి అంటే వణుకు పుట్టేలా చర్యలు తీసుకోవాలని వడ్డెమాన్ గ్రామస్తులు కోరుతున్నారు.

# డయాలసిస్ సేవలు ప్రారంభం



**టీ మీడియా, మే 14 ,మక్తల్:**నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ ను సందర్శించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ లో పూర్తిస్థాయిలో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో అన్ని వసతులతో కూడిన నూతన డయాలసిస్ సెంటర్ లో డయాలసిస్ బాధితులకు పూర్తిస్థాయిలో వైద్యం అందే విధంగా బాధితులకు చికిత్స అందుబాటులో రావడం జరిగింది అన్నారు.అడిగిన వెంటనే మక్తల్ నియోజకవర్గానికి ఆత్మకూరుకు నూతన డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు అయ్యేలా సహాయ సహకారాలు అందించినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరుపును కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే. ఆత్మకూరులో మాత్రం రాయలసీస్ సేవల కొరకు కంటైనర్ చర్చి దాదాపు నెలగా వస్తుంది కానీ సేవలు మాత్రం అందుబాటులోకి రాలేదు త్వరగా సేవలు అందుబాటులో వచ్చేలా చేయాలని ఆత్మకు డయాలసిస్ బాధితులు కోరుతున్నాను. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చిన్నారెడ్డి





**టీ మీడియా, మే 14, వనపర్తి బ్యూరో :** గోపాల్ పేట్ మండల్ కేంద్రంలో పద్మావతి గార్డెన్స్ లో గోపాల్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.కందిరీగ తాండ కు చెందిన లోక్య నాయక్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. రవి నాయక్ జయశ్రీ లకు అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.అనంతరం వనపర్తి మండల్ పెద్దగూడెం గ్రామానికి చెందిన గుండాల సుగుణమ్మ కొడుకు గుండాల తిరుమలేష్, శేరొడ్డుల రాములు కూతురు శ్రావణి వివాహానికి చిన్నారెడ్డి తిరుమలేష్ ,శ్రావణి లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

**పార్థివ దేహానికి నివాళులు**

వనపర్తి మండల్ అంకూర్ గ్రామానికి చెందిన నమ్మి కృష్ణయ్య గుండ్ల లక్ష్మినరసింహ స్వామి టెంపుల్ లో ప్రముఖ పూజారి. కృష్ణయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కృష్ణయ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.



# ఏపీ అభివృద్ధి కోసం నయా ప్లాన్

**-రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం**

**టి మీడియా, మే 14, అమరావతి:**సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పనిచేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ఉన్న 973.70 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పే ప్రణాళికలను ప్రారంభించింది. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో చేసిన సమీక్ష లో పలు కీలక అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టీకే.రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో జరిగిన సమావేశం లో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు.

**ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్**

తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు.

**స్పెషల్ పర్పస్ వెహికల్**

ఇందుకోసం స్పెషల్ పర్మస్ వెహికిల్‌ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ది చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. అవసరమైన కార్యాచరణ వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ పోర్టులో మరింత చౌకగా సరుకు రవాణాకు అవకాశం కల్పించాలని సిఎం కేంద్ర అధికారులను కోరారు. అదే విధంగా రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజం ప్రాజెక్టులకు ఉన్న అవకాశాలను కూడా ఈ సమావేశంలో అధికారులు వివరించారు. పోలవరం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాంతాల్లో రివర్ క్రూయిజ్ సర్క్యూట్స్ ను అభివృద్ధి చేసే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు.



# కొత్త రేషన్ కార్డులు వచ్చేశాయోచ్.

**- ఈజీగా డౌన్‌లోడ్ చేసుకోండి..**

**టీ మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి.. అలాంటి వారికి తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మే నెల నుంచి రేషన్ తీసుకునేందుకు అర్హులంటూ ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ.. మెస్సెజ్‌లు కూడా పంపించింది.. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని.. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుంచి మే కోటా బియ్యం పొందవచ్చని అధికారులు తెలిపారు. అంతేకాకుండా.. కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డు నెంబర్ తో సహా మెస్సెజ్ లు వచ్చాయని.. వారు స్టేటస్ ను చూసుకోవచ్చని అధికారులు తెలిపారు. అలాగే.. దరఖాస్తు చేసుకున్న వారు మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఆధారంగా స్టేటస్ ను చెక్ చేసుకోవచ్చు..అయితే.. లబ్ధిదారులు రేషన్ కార్డు నెంబర్ ప్రకారంతో అధికారిక వెబ్‌సైట్‌లో తమ కార్డును నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.. దీనిలో కార్డులోని కుటుంబసభ్యుల పూర్తి వివరాలు కనిపిస్తాయి.. అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ అయిన తర్వాత.. రిఫరెన్స్ నెంబర్ లేదా కొత్త లేదా పాత రేషన్ కార్డు నెంబర్ ను ఎంటర్ చేయాలి.. ఆ తర్వాత మీ జిల్లా పేరును సెలెక్ట్ చేసుకోవాలి.. ఆ తర్వాత సెర్చ్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి.. ఇదిలాఉంటే.. రేషన్ కార్డు స్థితి తెలియకపోతే.. దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల ఆఫీసుల్లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు.అంతేకాకుండా ఏళ్లుగా రేషన్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం ఎదురు చూస్తున్న వారికి కూడా కీలక అప్డేట్ ఇచ్చింది.. చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ప్రకారం.. పేర్లను కూడా యాడ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీనికోసం కూడా పైన ఇచ్చిన లింకును క్లిక్ చేయండి.. దీనిలో పాత రేషన్ కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా, కార్డులోని సభ్యుల జాబితాను చూడవచ్చు.. డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..కాగా.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన, గ్రామ సభలు, కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా.. ఎక్కడ రేషన్ కార్డు ఉన్నా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా లబ్ధిదారులకు రేషన్ సరకులు అందుతాయి.

# కర్రెగుట్ట నక్సల్స్ ఆపరేషన్

- 21రోజుల్లో 31మంది మావోయిస్టులు మృతి
- ఛత్తీస్‌గఢ్ డీజీపీ,సీఆర్‌పీఎఫ్ డీజీ




**టీ మీడియా,మే 14,బీజాపూర్:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టలో జరిగి భారీ నక్సల్ ఆపరేషన్స్‌లో మావోయిస్టులకు భారీగానే ఎదురుదెబ్బ తగిలింది. ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా దళాలు 31మంది నక్సలైట్లను హతమార్చినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. బుధవారం బీజాపూర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆపరేషన్‌కు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ సమావేశంలో సీఆర్?పీఎఫ్ డీజీ, చత్తీస్‌గఢ్ డీజీపీ పాల్గొన్నారు.

**21 ఎన్‌కౌంటర్లు**

'కర్రెగుట్ట కొండలు చుట్టూ ఏప్రిల్ 21న ఆపరేషన్ కగార్ పేరుతో దీనిని ప్రారంభించాం. దాదాపు 21 రోజులు పాటు జరిగిన భారీ ఆపరేషన్‌లో దాదాపు 20,000మంది సిబ్బంది పాల్గొన్నారు. చత్తీస్‌గఢ్ పోలీసులు, సీఆపీఎఫ్ సిబ్బంది ఉన్నారు. మే 11న ఆపరేషన్‌ను విరమించుకున్నాం. ఈ భారీ ఆపరేషన్‌లో మొత్తం 21 ఎన్‌కౌంటర్లు జరిగాయి. 16మంది మహిళ కేడర్స్‌తో సహా 31మంది మావోయిస్టులు మరణించారు. వారి నుంచి ఎస్యల్ ఆర్,ఇతర ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ సహా 35 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం' అని ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్ దేవ్‌గౌతమ్ తెలిపారు.

**భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం**

ఇక మృతుల్లో 28మందిని గుర్తించినట్లు సీఆర్‌పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు. వారిలో రూ. 1.75 కోట్ల రివార్డ ఉన్న మావోయిస్టు కూడా చనిపోయినట్లు తెలిపారు. 'కర్రెగుట్టలో 214 బంగర్లు గుర్తించి ధ్వంసం చేశాం. 450 ఐఈడీలు, 818 బారెల్ గ్రెనేడ్ లాంచర్ల షెల్స్, 899 కార్డ్‌టెక్స్ డిటోనేటర్లు, భారీ మొత్తం పేలుడు పదార్థలను స్వాధీనం చేసుకున్నాం. అంతేకాకుండా దాదాపు 12,000 కిలోల ఆహార పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నాం. దేశంలోని 6 జిల్లాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో ఛత్తీస్‌గఢ్‌లో నాలుగు, మహారాష్ట్ర, ఝూరండ్‌లో ఒక్కొక్కటి ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో సుక్మా, బీజాపూర్, నారాయణపూర్, కాంకేర్ జిల్లాలు నక్సల్స్ ప్రభావిత జిల్లాలు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజం పూర్తిగా అంతమవుతుంది. నక్సలిజాన్ని ఎలాగైనా నిర్మూలించాలి. ఇదే మా ప్రతిజ్ఞ. ఇక ఈ ప్రాంతంలో మా కదలికను తిరిగి ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నాం. పూర్వం, ప్రజలు ఆలయంలో పూజలు చేయడానికి ఇక్కడికి వచ్చేవారు. ఇక్కడ నక్సలైట్ శిబిరాలు ఏర్పాటు చేసినప్పటీ నుంచి ఈ కార్యకలాపాలు ఆగిపోయాయి. మేం దాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం' అని డీజీపీ తెలిపారు.

# సరళంగా అనుమతుల ప్రక్రియ

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





**టీ మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో చేపట్టే వివిధ రకాల నిర్మాణాలు, ఇతర సదుపాయాల కల్పనకు సంబంధించిన పౌర సేవలు, అనుమతుల ప్రక్రియ సరళంగా, సులభతరంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇందుకు సంబంధించి సమగ్ర అధ్యయనంతో సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో పౌర సేవలు, అనుమతుల మంజూరు వంటి అంశాలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలోని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్‌లో వివిధ రకాల నిర్మాణాలకు ప్రజలు పలు విభాగాలకు దరఖాస్తులు చేసుకొని ఆయా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే ప్లాట్‌ఫామ్‌పై దరఖాస్తు చేసుకుని సింగిల్ విండోలో అనుమతి లభించేలా వ్యవస్థ ఉండాలని ఆదేశించారు. ఇందుకు రెవెన్యూ, పురపాలక, జల వనరులు, నీటి సరఫరా, మురుగు నీటి పారుదల, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ తదితర విభాగాలు సంయుక్తంగా పని చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆయా శాఖలు వసూలు చేసే బిల్లులు సైతం ఒకేసారి, ఒకే విండో ద్వారా చెల్లించే విధానానికి రూపకల్పన జరగాలన్నారు. వినియోగదారులు చెల్లించే మొత్తాన్ని ఆయా విభాగాల ఖాతాల్లో జమయ్యే విధానాన్ని రూపొందించాలన్నారు. ఈ క్రమంలో ఆస్తులు, వనరుల గుర్తింపునకు లైడార్ సర్వే చేయాలని, మరింత సులభతర విధానాల అధ్యయనానికి నిపుణుల సలహాలు తీసుకోవాలని సూచించారు. అనుమతుల ప్రక్రియలో అనవసరమైన జాప్యం జరగరాదని, ఏ కారణం లేకుండా అనుమతులను నిరాకరించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఏదైనా కారణం చేత అనుమతులకు ఆలస్యమైతే వివరాలను దరఖాస్తుదారుడి తెలియజేసి వాటి పరిష్కారానికి మార్గాలను కూడా అధికారులే సూచించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సెంచరీ దాటిన బామ్మ..

**-నాలుగు తరాలతో కలిసి జన్మదిన వేడుకలు**



**టీ మీడియా,మే14,చింతకాని:** నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించిన వాళ్లు చాలా అరుదుగా ఉంటారు. అలా నూరేళ్ల వయసు వచ్చిన సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్న ఓ బామ్మ నాలుగు తరాల మనవళ్లు, మనవరాళ్ల సమక్షంలో ఘనంగా వందేళ్ల పుట్టిన రోజు వేడుకలు జరుపుకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన యలమద్ది సీతమ్మ 100వ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు బంధుమిత్రులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.తన వయసు నూరేళ్ల అంటూ నవ్వుతూ చెప్తున్న బామ్మ నూరేళ్ల వయసులోను ఇతరులపై ఆధారపడకుండా తన పని తాను చేసుకుంటూ ఆరోగ్యంగా జీవిస్తుంది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఇద్దరు ఆడపిల్లలు. నాలుగు తరాల కుటుంబ సభ్యులు మనవళ్లు, మనువరాళ్లు, ముని మనవళ్లు, మునివరాళ్లు మొత్తం 25 మంది కుటుంబ సభ్యులు, బంధువుల నడుమ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేయించి పండుగ వాతావరణంలా జరుపుకొన్నారు. సమయానికి తింటూ, కష్టపడి పని చేస్తే జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని సీతమ్మ తన అనుభావాలను మనువళ్లు, మనవరాళ్లతో పంచుకున్నారు. కష్ట,నష్టాల్లోను తమను కంటికిరెప్పలా కాపాడుతూ తమను ఈ స్థాయికి తీసుకొచ్చినందుకు సీతమ్మకు కుమారులు, కూతుర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరికాలో తెలుగు విద్యార్థిని మృత్యువాత..



**టీ మీడియా,మే14,కట్టంగూరు:** కన్నవారి కలలను సహకారం చేసేందుకు ఎందరో భారతీయ విద్యార్థులు అమెరికా వెళ్లి చదువుకుంటున్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసిన ఓ విద్యార్థిని ఉద్యోగం కోసం ప్రయత్నిస్తోంది. త్వరలోనే తమ కూతురు ప్రయోజకురాలు అవుతుందని తల్లిదండ్రులు సంతోషపడ్డారు. కానీ ఉద్యోగ కల సాకారమయ్యే వేళ అనారోగ్యంతో కన్ను మూసింది ఆ విద్యార్థిని. దీంతో కూతురి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం పందెనపల్లికి చెందిన కొండి వెంకట్‌రెడ్డి, శోభారాణి దంపతులకు కుమారుడు, కుమార్తె ప్రియాంక(26) ఉన్నారు. ఉన్నంతలో తమ ఇద్దరి పిల్లలను కష్టపడి చదివించారు. చదువుల్లో తమ ఇద్దరు పిల్లలు ప్రతిభ కనబరుస్తుండడంతో ప్రయోజకులు అవుతారని తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. కూతురు ప్రియాంక ఢిల్లీలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి, 2023 జనవరిలో అమెరికాలోని అలబామా యూనివర్సిటీలో ఎమ్మెస్సీలో చేరింది.పీజీ పూర్తి చేసిన ప్రియాంక.. పార్ట్ టైం వర్క్ చేస్తూ ఉద్యోగ ప్రయత్నాల్లో ఉంది. ప్రతిరోజు తల్లిదండ్రులతో మాట్లాడే ప్రియాంక.. రెండు రోజులుగా ఫోన్ చేయలేదు. దీంతో ఈ నెల 4న తండ్రి వెంకట్‌రెడ్డి ప్రియాంకకు ఫోన్ చేయగా, దంత సంబంధిత అనారోగ్యంతో 3 రోజులుగా అస్వస్థతగా ఉందని తెలిపింది. హాస్పిటల్‌కి వెళ్లి ట్రీట్‌మెంట్ కూడా తీసుకుంటున్నానని చెప్పింది. అయితే ఇన్సూరెన్స్ లేకపోవడంతో చికిత్స కోసం ఎక్కువ వ్యయం అయిందని, ఇన్సూరెన్స్‌కు దరఖాస్తు చేశానని తండ్రికి ఫోన్ లో చెప్పింది. రెండు రోజులకు ఇన్సూరెన్స్ అప్రూవల్ రావడంతో సంబంధిత ఇన్సూరెన్స్ పేపర్లను తీసుకొని ప్రియాంక స్థానిక ఆసుపత్రికి వెళ్ళింది.ప్రియాంకను పరీక్షించిన డాక్టర్లు బ్లడ్ ఇన్ఫెక్షన్ ఉందని, వెంటనే ఆస్పత్రిలో చేరాలని సూచించారు. ఆసుపత్రిలో చేరేందుకు తాను ప్రిపేర్ కాలేదని, రెండు రోజుల తర్వాత ఆస్పత్రిలో చేరుతాననే వెళ్లిపోయింది. కానీ ఈ నెల 6న స్నానం చేసేందుకు వెళ్లిన ప్రియాంక బాత్‌రూంలో పడిపోయింది. అపస్మారక స్థితికి చేరుకున్న ప్రియాంకను ఫ్రెండ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా సమీపంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే పరిస్థితి విషమించడంతో ప్రియాంకకు వెంటిలేటర్ అమర్చి చికిత్స అందించారు. బ్లడ్ ఇన్ఫెక్షన్ తీవ్రం కావడంతో ప్రియాంక బ్రెయిన్ డెడ్ అయిందని డాక్టర్లు నిర్ధారించారు. తల్లిదండ్రులు, ప్రియాంక బంధువులతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం వెంటిలేటర్ తీసివేయడంతో ప్రియాంక మే 8వ తేదీన మృతిచెందింది. మరో రెండు రోజుల్లో ప్రియాంక మృతదేహం హైదరాబాద్ కు చేరుకోనుంది. కూతురు ప్రియాంక ఉద్యోగం రాగానే పెళ్లి చేయాలని భావించిన తల్లిదండ్రులు.. ఈ ఘటనతో గుండెల అవిసెలా రోదిస్తున్నారు. దీంతో ప్రియాంక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పోలవరంలో మూడో ట్రెంచ్ కట్టర్

**-పనులు ప్రారంభం**



**టీ మీడియా, మే 14,పోలవరం :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో మూడవ ట్రెంచ్ కట్టర్‌కు పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే రెండు ట్రెంచ్ కట్టర్లతో పనులు చేసిన అధికారులు కొంతమేర ట్రెంచ్ కటింగ్ కాంక్రీటు పనులు పూర్తి చేశారు. అధికారికంగా డిజైను ఆమోదం జరిగిన ప్రాంతాల్లో డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం గైడ్ వాల్ నిర్మించి కొంతమేర కాంక్రీటు పనులు పూర్తి చేశారు. మిగిలిన ప్రాంతాల్లో ట్రెంచ్ కట్టర్ ద్వారా రాతి పొరలు వచ్చే వరకూ తవ్వకాలు జరపాల్సి ఉంది. రాతిపొర గట్టిదనం లేకపోవడం, రాతి పొర ఇసుకలా పిండిపిండి అవుతుండటం వల్ల గట్టి రాతిపొర వచ్చే వరకూ తవ్వకాలు చేయాల్సిందేనని గత వారం పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన నిపుణుల బృందం సూచించింది. దీంతో అధికారులు ఇప్పటి వరకూ రెండు ట్రెంచ్ కట్టర్లకు తోడు మూడో ట్రెంచ్ కట్టర్‌ను రంగంలోకి దింపి పనులు వేగవంతం చేశారు. కార్యక్రమంలో జలవనరులశాఖ అధికారులు డి.శ్రీనివాస్, అనిల్‌కుమార్, శ్రీరామపటేల్, నిర్మల, బావర్ ప్రతినిధులు హసన్, మహీధర్, మెగా జీఎం గంగాధర్, డిజిఎం పి.మురళీ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేయాలి : ఏవో సూరిబాబు




**టీ మీడియా, మే 14,ముసునూరు (ఏలూరు) :** రైతులందరూ పంట మార్పిడి విధానం అలవర్చుకోవాలని, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని ముసునూరు మండల వ్యవసాయ అధికారి సూరిబాబు అన్నారు. బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై ఎం టి కాంతమ్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ సూరిబాబు ప్రకృతి వ్యవసాయ రైతులను దుశాల్వా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్‌ఎంలుగా నియమించాలి




**టీ మీడియా, మే 14,ఆదోని:** ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను నియమించాలని ఎస్టియు ఆదోని మండల కార్యదర్శి సుధాకర్ బాబు కోరారు. ఆదోని, కౌతాళం మండలాల నాయకుల సమావేశం ఆదోని ఎస్టియు భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి ఎస్టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.సి. సుంకన్న హాజరై మాట్లాడుతూ ఈ నెలలో పదోన్నతులు, బదిలీలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో హేతుబద్ధీకరణలో మిగిలిపోతున్న స్కూల్ అసిస్టెంట్లను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించాలనుకోవడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దీని వలన సీనియర్ ఎస్జీటి ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని వెంటనే ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలకే పరిమితం చేయాలని తిరిగి ప్రాథమిక విద్యా వ్యవస్థలోకి తీసుకురావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎస్జీ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సీనియర్ ఎస్జీటిలకు ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఎస్టియూ జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు బి. రామాంజనేయులు మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ ని నియమించి వెంటనే 30% ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బకాయిలు ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టియు ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ, ఆర్థిక కార్యదర్శి శేక్షావలి, సీనియర్ నాయకులు గణేష్ , లక్ష్మన్న వున్నారు.

# ఉన్నత విద్యా మండలి కీలక నిర్ణయం..

**-త్వరలో డిగ్రీలో కొత్త కోర్సులు!**

TSCHE
Telangana State Council of Higher Ed
A statutory Body of the Government of Telangana

**టీ మీడియా, మే 14, హైదరాబాద్ బ్యూరో :** డిగ్రీలో కొత్త కోర్సులను ప్రవేశ పెట్టాలని ఉన్నత విద్యా మండలి అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా బీఏ డిఫెన్స్ సైన్స్ సెక్యూరిటీ తో సహా 18 కోర్సులను తీసుకురావాలని చూస్తున్నారు. తొలుత సెలెక్టెడ్ కాలేజీల్లో వీటిని అమలు చేసి దానికి వచ్చే ఆదరణకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంప్లిమెంట్ చేయాలని అధికారులు భావిస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులు అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫీసర్లు చెబుతున్నారు.ఇదిలా ఉండగా, డిగ్రీలో కామన్ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చే ప్లాన్‌లో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది.అలాగే సబ్జెక్టుల వారీగా 30 నుంచి 40 ప్రశ్నలతో కూడిన మెటీరియల్ ను కూడా విద్యార్థులకు అందించాలని అధికారులు ప్లాన్ చేస్తున్నారు. దీన్ని సైతం వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు విద్యాశాఖ అధికార వర్గాల సమాచారం.డిగ్రీ తో పాటు జేఎన్టీయూ సిలబస్ లోనూ పలు మార్పులు చేయాలనే యోచనలో ఉన్నత విద్యామండలి ఉన్నట్లు తెలుస్తోంది. రీసెర్చ్ కల్చర్‌ను మరింతగా ప్రోత్సహించేలా సిలబస్ రూపకల్పన చేపట్టాలని చూస్తున్నది. రీసెర్చ్ లు ఎక్కువగా జరిగితేనే పేరు ప్రఖ్యాతలు వస్తాయని, అందుకే దీని వైపునకు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. జేఎన్టీయూలో ప్రతి మూడేండ్లకోసారి సిలబస్ మార్చడం ఆనవాయితీ. ఆర్-22 పేరుతో మూడేండ్ల క్రితం సిలబస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సిలబస్ గడువు ముగియనుండటంతో ఆర్-25 పేరుతో కొత్త సిలబస్‌ను రూపొందించనున్నారు.అయితే ఇందుకోసం ఇప్పటికే కొంత మోడల్ సిలబస్‌ను రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఇంటర్న్ షిప్‌లు, కోర్సు పూర్తికాగానే ఉద్యోగం కల్పించే అత్యుత్తమ సిలబస్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నత విద్యామండలి అధికారులు భావిస్తున్నారు. యూజీసీ ఆమోదంతో డిగ్రీలో మొత్తం 18 కొత్త కోర్సులను ఉన్నత విద్యా మండలి ప్రవేశ పెట్టనుంది

# చిన్నారుల ప్రాణాలు తీసిన సరదా



**టీ మీడియా, మే 14, కడప :** లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సెలవులలో ఆనందంగా గడపడానికి అమ్మమ్మ ఇంటికి వచ్చి తిరిగిరాని అనంతలోకాలకు వెళ్లిపోయారు. ఈతకు వెళ్ళి ఐదుగురు బాలురు మృతి చెందారు. చెరువులో ఈతకు వెళ్లి గుంటలో ఇరుక్కుని బయటకు రాలేక ఊపిరి ఆడక నానా యాతన పడి ఊపిరి వదిలారు. అందరు కలిసికట్టుగా ఒకే గుంటలో ఇరుక్కుని ప్రాణాలు వదిలారు.కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సెలవులపై అమ్మమ్మ ఇంటికి వచ్చిన చిన్నారులు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మల్లేపల్లి గ్రామంలోని చెరువులో ఈతకు వెళ్లారు. సాయంత్రం అయినా బయటకు వెళ్లిన పిల్లలు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు కంగారుపడ్డారు. గ్రామంలో వెతుకుతుండగా పిల్లల బట్టలు, చెప్పులు చెరువు ఒడ్డున కనిపించాయి. దీంతో గ్రామస్తులంతా చెరువు వద్దకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, గజ ఈతగాళ్లతో చెరువులో పిల్లల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి వరకు పిల్లల ఆనవాళ్ళు తెలియలేదు. రాత్రి అయినా పోలీసులు, ఫైర్ సిబ్బంది, గజఈతగాళ్లు ఆపకుండా వెతకడంతో పిల్లలంతా ఒకే చోట విగత జీవులై కనిపించారు. వీరంతా అక్క చెల్లెలు, అన్న పిల్లలుగా గుర్తించారు. చనిపోయిన బాలురంతా 15 సంవత్సరాలలోపు వారే కావడంతో విశేషం. ఇందులో ఆళ్ళగడ్డకు చెందిన చరణ్, పార్దు ఇద్దరూ అన్నదమ్ములు ఒకే తల్లి పిలలు. వీరిద్దరు చనిపోవడంతో ఆ కుటుంబం మరింత శోకసంద్రంలో మునిగిపోయింది.హర్ష జమ్మలమడుగుకు చెందిన బాలుడు కాగా, దీక్షిత్ మల్లెపల్లికి చెందిన బాలుడు, తరుణ్ అదే మండలంలోని నల్లారు కొట్టాలకు చెందిన బాలుడు. మల్లెపల్లి చెరువులో మట్టి కోసం తవ్విన గుంతలోనే వీరి మృతదేహాలు లభ్యమైనట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల తవ్విన గుంత లోతు ఎంతో తెలియక ఈతకు వెళ్లిన ఈ ఐదుగురు బాలురు చనిపోయి ఉంటారని స్థానికులు అంటున్నారు. ఆనందంగా ఆహ్లాదంగా గడపాల్సిన పిల్లలు ఈతకు వెళ్లి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోవడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

# రాష్ట్రపతి ముర్మును కలిసిన సీడీఎస్, త్రివిధ దళాధిపతులు



**టీ మీడియా, మే 14,న్యూఢిల్లీ :** భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును "చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టేట్" (సీడీఎస్) అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు కలిశారు. వీరిలో సైన్యం అధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్మును కలిసిన అధికారులు "ఆపరేషన్ సిందూర్" విజయం గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం ప్రతిస్పందించిన తీరును, సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు.

# సాగర్, పులిచింతలలో తగ్గిన నీటి నిల్వలు

**-కృష్ణా పరివాహక ప్రాంతంలో పొంచి ఉన్న ఎద్దడి**



**టీ మీడియా, మే 14,-గుంటూరు :** కృష్ణా బేసిన్‌లోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయి. వేసవి తీవ్రత పెరగడం, ఆరు నెలలుగా సరైన వర్షాలు లేకపోవడం, ఎగువ నుంచి నీటి ప్రవాహం నిలిచిపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. శ్రీశైలం, నాగార్జుసాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీల్లో నీటి నిల్వలు తగ్గడంతో ఈ ఏడాది ముందస్తు ఖరీఫ్‌పై రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. కోస్తా జిల్లాల్లో గత నాలుగు రోజులుగా వేసవి తీవ్రత పెరిగింది. వడగాల్పులు ఉధృతమయ్యాయి. నీటి నిల్వలు తగ్గడం వల్ల తాగునీటి ఇబ్బందులు పొంచి ఉన్నాయి. శ్రీశైలంలో గరిష్ఠ నీటి నిల్వ 215.08 టిఎంసిలు కాగా, మంగళవారం 36.77 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. నాగార్జున సాగర్ జలాశయం గరిష్ఠ నీటి నిల్వ 312.04 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 136.65 టిఎంసిలు మాత్రమే ఉన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. పులిచింతలలో గరిష్ఠ నీటి నిల్వ 45.77 టిఎంసిలు కాగ్క, ప్రస్తుతం 26.29 టిఎంసిలు మాత్రమే ఉన్నాయి. మూడు జలాశయాల నుంచి దిగువకు నీటి విడుదల జరగడం లేదు. ప్రకాశం బ్యారేజీ గరిష్ఠ నీటి నిల్వ 3.07 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 2.69 టిఎంసిలు ఉన్నాయి. పులిచింతలలో నీటి నిల్వ పూర్తిగా తగ్గడం వల్ల ప్రకాశం బ్యారేజీకి కేవలం తాగునీటికి రోజుకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం, సాగర్ నుంచి పూర్తిగా నీటి విడుదల నిలిపివేశారు. నాగార్జున సాగర్ ఆయకట్టు, కృష్ణా డెల్టాలో గత ఖరీఫ్‌లోనే అవసరానికి మించి కృష్ణా జలాలను వినియోగించుకున్నట్టు తెలంగాణ ప్రభుత్వం కృష్ణా వాటర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు ఫిర్యాదు చేయడంతో రబీకి కూడా కృష్ణా పరివాహక ప్రాంతానికి అరకొరగానే నీటి సరఫరా జరిగింది. ఈ నేపథ్యంలో గుంటూరు, పల్నాడు, ప్రకాశం, ఉమ్మడి కృష్ణా, బాపట్ల జిల్లాల్లో తాగునీటి ఎద్దడి పెరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో తాగునీటి పనులు పూర్తి కాకపోవడంతో పలు గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. గతేడాది కాలంలో కూడా జలజీవన్ మిషన్ ద్వారా పనులు పూర్తి కాలేదు. గుంటూరు జిల్లాలో మొత్తం 260 రక్షిత నీటి చెరువులు ఉండగా, సాగర్ కాల్వల నుంచి పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో పల్నాడు జిల్లాలో 200 చెరువుల్లో నీటి నిల్వలు పడిపోయాయి. చిలకలూరిపేట, వినుకొండ తదితర ప్రాంతాలకూ తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. రాబోయే నెల రోజుల్లో వర్షాలు కురిస్తే పరిస్థితి మెరుగుపడుతుందని లేదంటే జలాశయాల్లో నీటి నిల్వలు మరింత తగ్గుతాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. వర్షాలు పూర్తి స్థాయిలో కురవడానికి ఇంకా రెండు నెలల సమయం ఉందని, అప్పటివరకు తాగునీటికి తప్ప ఇతర అవసరాలకు నీటి విడుదల ఉండదని ఆ వర్గాలు తెలిపాయి.

# పంటల బీమా అస్తవ్యస్తం

**- నాలుగేళ్లుగా నయాపైసా దక్కని పరిహారం**

**- 2022 రబీ నుంచి క్లెయిములు బంద్**

**టీ మీడియా, మే 14,ప్రత్యేక ప్రతినిధి- అమరావతి :** ప్రకృతి విపత్తులతో పంటలు నష్టపోయిన రైతులకు కొంతలో కొంతైనా ఆసరా కావాల్సిన పంటల బీమా కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో వైసిపి, టిడిపి ప్రభుత్వాల నిర్వాకం వలన అస్తవ్యస్తమైంది. మోడీ సర్కారు ఒత్తిడితో ఫసల్ బీమాలో వైసిపి ప్రభుత్వం చేరాక 2022 రబీ లాగాయత్ ప్రస్తుత రబీ వరకు వరుసగా ఐదు సీజన్లకుగాను వివత్తు బాధిత అన్నదాతలకు నయాపైసా పరిహారం అందలేదు. వైసిపి సర్కారు ఇన్సూరెన్స్ కంపెనీలకు తన వంతు ప్రీమియం చెల్లించకుండా చివరి వరకు జాప్యం చేసింది. వైసిపిపై విరుచుకుపడటమే కాకుండా పాత ప్రభుత్వ బకాయిలను తాము చెల్లిస్తామని చెప్పిన టిడిపి కూటమి సర్కారు చెల్లించకుండా ఎగనామం పెట్టింది. తామొచ్చాక సమగ్ర పంటల బీమా తెస్తామని హామీ ఇచ్చి అప్పటి వరకు ఉన్న ఉచిత పంటల బీమాను ప్రస్తుత రబీ నుంచి ఎత్తేసి రైతులపై ప్రీమియం భారం మోపింది. అటు కేంద్రం తన వంతు ప్రీమియం జమ చేయకుండా పేరపెట్టి ంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఈ ధోరణి విపత్తులతో పంటలు కోల్పోయి ఆర్థికంగా చితికిపోయిన రైతులకు బీమా లేకుండా అన్యాయం చేశాయి.వైసిపి వచ్చాక 2019 రబీ మొదలు కేంద్ర పథకాల నుంచి వైదొలికి తానే సొంతంగా, ఇన్సూరెన్స్ కంపెనీలతో సంబంధం లేకుండా పంటల బీమా నిర్వహించింది. తదుపరి మోడీ ప్రభుత్వ ఒత్తిడితో 2022 ఖరీఫ్ నుంచి కేంద్ర పథకా ల్లో చేరినప్పటికీ రైతుల తరఫున ప్రీమియంను తానే భరించి ఇ-క్రాప్ డేటా ఆధారంగా ఉచిత పంటల బీమా అమలు చేసింది. ఆ ఏడాది ఖరీఫ్, రబీలో ఫసల్ బీమా (దిగుబడి ఆధారితం) నిర్వహణ కేంద్రం నిర్దేశం కిందికి వెళ్లడంతో కంపెనీలు రంగ ప్రవేశం చేశాయి. వాతావరణ బీమాను మాత్రం కంపెనీలతో సంబంధం లేకుండా రాష్ట్రమే నిర్వహిం చింది. 2023 ఖరీఫ్ నుంచి ఫసల్, వాతావరణ రెండు పథకాలూ కేంద్రం నిర్దేశంలోకి వెళ్లాయి. ఇన్సూరెన్స్ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. 2022-23 రబీ నుంచి 2023 ఖరీఫ్, 2023-24 రబీ ఈ మూడు సీజన్లకూ వైసిపి సర్కారు తాను చెల్లించాల్సిన ప్రీమియం వాటాను పూర్తి స్థాయిలో విడుదల చేయలేదు. రాష్ట్రం తన వాటా పెట్టుకోలేదన్న సాకుతో కేంద్రమూ తన వాటా ప్రీమియాన్ని జమ చేయలేదు. ఆ మూడు సీజన్లలో కరువు, తుపాన్లు, వరదలు లక్షల ఎకరాల్లో పంటలను కబళించి రైతులను ఆర్థికంగా కుంగదీశాయి. నేటికీ క్లెయిములు లేవు.

**బకాయిల జోలికిపోని కూటమి**

వైసిపి సర్కారు 2022 రబీ (ఫసల్) ప్రీమియం రూ.644 కోట్లు, 2023-24 ఖరీఫ్, రబీలకుగాను ఫసల్, వాతావరణ బీమాకు రూ.1,344 కోట్లు కంపెనీలకు చెల్లించాలని కూటమి సర్కారు వెల్లడించింది. ఆ మొత్తాన్నీ తాము చెల్లించి రైతులకు బీమా పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చింది. రూ.2 వేల కోట్లకుపైన ఇప్పటికీ చెల్లించలేదని సమాచారం. సమగ్ర పంటల బీమా పేరిట కేంద్ర పథకాలతో కలిసి 2024-25 రబీ నుంచి బీమా అమలు చేస్తోంది. ఉచిత పంటల బీమాను ఎత్తేసింది. బీమా చేయించుకోవడాన్ని రైతుల ఇష్టాఇష్టాలకు వదిలేసింది. 2024 ఖరీఫ్ మట్టుకు ఉచిత పంటల బీమాను అమలు చేసింది. పూర్తి స్థాయిలో ప్రీమియం చెల్లించలేదు. కేంద్రం సైతం తగిన విధంగా తన వాటా నిధులివ్వలేదు. దాంతో విపత్తుల్లో పంటలు కోల్పోయిన రైతులెవ్వరికీ పరిహారం అందలేదు.